REGD: NO. H. 18 ఒక ప్రతి 0-20 పై. 13-11-64 శుక్రవారం

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 36 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 46



కాకతీయ శిల్ప కళాకృతులలో నిర్మింపబడిన గుంటూరు ద్వారాలలో ఒకటి: ఇదే రేపు బ్రహ్మానందరెడ్డి స్టేడియం సింహద్వారం.

# గుంటూరు విశేషాలు

## ముఖ్యమంత్రివర్గప్రాబల్య ప్రదర్శనం!

మా హైదరాబాదు విలేఖరి

దేశమంతటా పరిపాలనా బాధ్యత వహిస్తున్న పరిణతి చెందిన ప్రముఖరాజకీయసంస్థ సమావేశమో, లేక కళ్లకు మిరుమిట్లుగొలిపే దీపకాంతులు విగేల్మనిపించే రంగురంగు పతాకాలు, నృత్యనాటకాలతో పామర జనులందరినీ ఆకర్షించే జాతరో తెలియని విధంగా గుంటూరు "నెహరూ నగర్" లో అఖిలభారత కాంగ్రెసు కొనడమేకాక, ఈ సంవత్సరారంభంలో భువనేశ్వర్‌లో జరిగిన సమావేశం కూడా పూర్వంవలె ఏ శివాజీ పార్కులో ప్రత్యేకంగా వేసిన పందిరిలో నో కాక షణ్ముఖానంద హాలులో జరిగింది, శ్రీ నెహరూ హాజరైన చివరి అ. భా. కాం. సంఘ సమావేశానికిమాత్రం "అదివరకు ఎన్నడూ జరగనంతటి వైభవంగా" ఆహ్వాన సంఘంవారు, అంటే బ్రహ్మానందరెడ్డి, తిమ్మారెడ్డి, అలపాటి వెంక

—తరువాత 7 వ పేజీలో



నెహరూనగర్ చేరుకున్న ప్రధాని శ్రీ లాల్ బహదూరుకు స్వాగతం చెప్తున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, కేంద్రమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రభృతులు.

సమావేశం జరిగింది.

చేసిన తీర్మానాలను విస్మరించడం, ఎప్పటికప్పుడు సరికొత్తగా పాతతప్పులే మళ్లీ చేస్తూఉండడం కాంగ్రెసుకు జీవితపరిపాటైపోయింది. నెహరూగారు జీవించి ఉన్నప్పుడే పదిసంవత్సరాల్కితం, ఇక ఎప్పుడూ అ. భా. కాం. సంఘసమావేశాలు బహిరంగంగా జరపకూడదు, సభ్యులుకాని ప్రేక్షకులకు ప్రవేశం ఇవ్వకూడదని అధిష్టానవర్గం నిర్ణయించింది. ఒకసారి బొంబాయిలో జరిగిన సమావేశానికి యిలాగే వేలాది "ప్రేక్షకులు" టిక్కెట్లుకొనుక్కున్న ఆహ్వానసంఘసభ్యులువచ్చి, ప్రధానమైన చర్చలు జరగకుండా గలభా చేశారు. నెహరూగారు కనపడినప్పుడల్లా ఆయన సందర్శనంకోసం పరుగెత్తడం, ఆయన ప్రసంగించాలని పదేపదే కోరడంజరిగింది. అప్పటినుంచివార్షికమహాసభలకుమాత్రమే ప్రేక్షకులను రానివ్వాలికాని అ. భా. కాం. సంఘ సమావేశానికి కాదని నిర్ణయించారు. ఈమధ్య జరిగిన అ. భా. కాం. సంఘ సమావేశాలు పెద్దుగా ఆ ప్రకారంగానే జరిగాయి. ఢిల్లీలో ఏ సప్రూహౌసులో జరపు

# చప్పగా సమాప్తమైన

# ఏ.ఐ.సి.సి. సమావేశాలు

మా విజయవాడ ప్రతినిధి

నానాటికీ కాంగ్రెసులో ప్రస్ఫుటమౌతున్న అతివాద, మితవాదవర్గాలకు, ప్రగతి ప్రతిపక్షాలకు ప్రచ్ఛన్న పోరాటంలో మరొకరంగం గుంటూరులో యీ వారం జరిగిన ఆలిండియా కాంగ్రెసు కమిటీ సమావేశం.

ఇంతకుమించి గుంటూరు మహాసభలు సాధించిన ఘనకార్యం లేదనేచెప్పాలి.

ఒక్కటిమాత్రం కాంగ్రెసు నాయకులు తెలుసుకున్నారు. ఆంధ్రులు చక్కటి ఆతిథ్యం, స్వాగతం ఇవ్వగల విద్యని వ్యాపయం కలవారని. మాయాబజారులాగ నాలుగువారాలలో నెహరూనగర్ నిర్మించారు, అన్ని విధాల అనుకూలమయిన ఎర్ర చెరువును పూడ్చి చిన్ననగరాన్ని సృష్టించారు. అన్ని హంగులు తీర్చిదిద్దారు.

సభామంటపం అలంకరణ ఘన కళాభిరుచిని ప్రతిబింబింపచేసింది. రేపు ఆటల పోటీల స్టేడియంగా రూపొందవల్సిన ఆ స్థలానికి ముఖద్వారం కాకతీయశిల్పం నమూనాలో తీర్చారు. ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారి పేరు పెట్టారు. సినిమా ఆర్టిస్టు శ్రీ గోఖలే విజయనగరరాజ్యంనాటి శిల్పకళాప్రతిభను గుర్తుకుతెచ్చే ప్రకాశం ద్వారం అయితేనేమిటి మిగతా స్వాగత ద్వారాలయితేనేమిటి నమ్మించి మోసపుచ్చేటంత అందంగా సహజంగా తయారు చేసారు.

అతిధిసత్కారాలుకూడా చాలా వైభవంగా జరిగాయి. మంత్రులకు, నాయకులకు, సభ్యులకు, ఇతర ముఖ్యఅహ్వానితులకు చాలా చక్కని యేర్పాట్లు చేశారు. మంత్రి ఆలపాటి కార్యనిర్వాహణాధురీణత్వం బాగా రాణించింది.

అలాగని లోపాలులేవని, జరగలేదని కాదు. వందలకొలదీ హోమ్ గార్డులు,

—తరువాత 7.వ పేజీలో

నిర్మల

కాఫీనే త్రాగుచున్నాము

వక్కపొడినే వాడుచున్నాము

అనేహామిడుంటే అంతేచాలు

మా వ్యాను, డెలివరి లేని చోట్ల ఏజంట్లు కావలయును. వివరములకు వ్రాయండి.

నిర్మల కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు, ఫోను 280 నెల్లూరు.

ARJUN

